RNI-TELTEL/2017/72695

15 జూలై 2023

శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :130

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

విజయవంతంగా కక్ష్యలోకి
చంద్రయాన్-3
ఇస్రో శాస్త్రవేత్తల సంబరాలు

మధ్యాహ్నం నింగికెగసిన చంద్రయాన్-3

ప్రొపల్షన్ మాడ్యూల్ ను మోసుకెళ్లిన ఎల్వీమ్3-ఎం4 రాకెట్

చంద్రయాన్-3ని భూకక్ష్యలో ప్రవేశపెట్టిన రాకెట్

40 రోజుల పాటు ప్రయాణించి చంద్రుడ్ని చేరుకోనున్న మాడ్యూల్

హైదరాబాద్(శుభ తెలంగాణ): :శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి ఈ మధ్యాహ్నం నింగికెగిసిన చంద్రయాన్-3 మాడ్యూల్ నిర్దేశిత కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది. చంద్రయాన్-3ని గగనానికి మోసుకెళ్లిన ఎల్వీమ్3-ఎం4 రాకెట్ అన్ని దశలు

వివరాలు 2లో..

సుప్రీంకోర్టుకు మరో ఇద్దరు కొత్త న్యాయమూర్తులు

- ప్రమాణం చేసిన జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎస్.వెంకటనారాయణ
- 34కు గాను 32కి చేరిన సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య
- మదనపల్లెలో జన్మించిన జస్టిస్ ఎస్.వెంకటనారాయణ

వివరాలు 2లో..

ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ

- రెండు రోజుల పర్యటన నిమిత్తం నిన్న ఫ్రాన్స్ చేరుకున్న మోదీ
- పారిస్ చేరుకున్న మోదీకి రెడ్‌కార్పెట్ స్వాగతం
- మాక్రాన్ చేతుల మీదుగా గ్రాండ్ క్రాస్ ఆఫ్ ద లెజియన్ ఆఫ్ ఆనర్'ను అందుకున్న మోదీ

వివరాలు 2లో..

మాతృభూమి అభివృద్ధికోసం తపించే మీరే మాకు స్ఫూర్తి
న్యూయార్క్ లోని ప్రవాస భారతీయులతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

- న్యూయార్క్ లో ఇండియన్ కాన్సులేట్ ఏర్పాటుచేసిన ప్రవాస భారతీయులతో సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- ప్రపంచ ఫార్మసీహబ్, ఫ్యాక్టరీ ఆఫ్ ద వరల్డ్ గా ఎదగడంలో క్రమంలో దేశ యువత, భారతసంతతి ప్రజల పాత్ర కీలకమని వెల్లడి
- 'జననీ జన్మభూమిశ్చ, స్వర్గాదపీ గరీయసి' అన్న శ్రీరాముడి మాటలను గుర్తుచేసిన కిషన్ రెడ్డి.
- ప్రపంచమంతా ఆర్థికమాంద్యం ఉన్నా భారతదేశంపై దీని ప్రభావం లేకపోవడానికి మోదీ సర్కారు అనుసరిస్తున్న విధానాలే కారణం
- దేశం నేడు సాధిస్తున్న ప్రగతిని, పలు విజయాలను ప్రవాసీయులతో పంచుకున్న కేంద్రమంత్రి
- 1994లో మోదీ, ప్రహ్లాద్‌జోషి తదితరులతో కలిసి అమెరికా సందర్శించిన రోజులను గుర్తుచేసుకున్న కిషన్ రెడ్డి
- భారత కాలమానం ప్రకారం 14వ తేదీ అర్ధరాత్రి తర్వాత.. %ఖచీబొూ% వేదికగా..%న్రూాఖీ% సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్న కేంద్రమంత్రి

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఉద్యోగాలకోసం జన్మభూమిని, మాతృదేశాన్ని వదిలి వచ్చినా.. మన దేశ అభివృద్ధి గురించి ప్రవాసీయులు చేస్తున్న ఆలోచనలు తమలో స్ఫూర్తి రగిలి స్తాయని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ శ్రీ జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు.అధికారిక పర్యటన కోసం న్యూయార్క్ కు చేరుకున్న సందర్భంగా.. గురువారం సాయంత్రం (భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున) అమెరికాలోని భారత కాన్సుల్ జనరల్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రవాసీ భారతీయులతో కిషన్ రెడ్డి ఆత్మీయంగా సంభాషించారు. భారతదేశం నేడు సాధిస్తున్న విజయాల్లో, ప్రపంచ ఫార్మారంగ రాజధానిగా, ఫ్యాక్టరీ ఆఫ్ ద వరల్డ్ గా ఎదుగుతున్న క్రమంలో దేశ యువతతోపాటు, ప్రవాస భారతీయులు పోషిస్తున్న పాత్ర కీలకమని ఆయన అన్నారు. 'జననీ జన్మభూమిశ్చ, స్వర్గాదపీ గరీయసీ' అని రామాయణంలో రాముడు తన సోదరుడైన లక్ష్మణుని బోధించిన మాటలను గుర్తుచేస్తూ.. ఖండాతరాలు దాటి వచ్చినా.. జన్మభూమిపై ప్రవాసీయులు చూపిస్తున్న ప్రేమ, గౌరవం అద్భుతమన్నారు.

అమెరికా గడ్డపై ప్రతి భారతీయుడు మన దేశపు రాజదూత (అంబాసిడర్)గా.. దేశ గౌరవాన్ని

వివరాలు 2లో..

ఇస్రో శాస్త్రవేత్తల స్ఫూర్తికి, చాతుర్యానికి వందనం చేస్తున్నా

చంద్రయాన్-3 భూకక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశం

ఇస్రో శాస్త్రవేత్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు తెలిపిన ప్రధాని

భారత అంతరిక్ష పరిశోధన రంగం చరిత్రలో కొత్త అధ్యాయం అని వ్యాఖ్యలు

వివరాలు 2లో..

సుఖేష్ ఎవడో కూడా తెలియదు..
అతనిపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటాం : కేటీఆర్

సుఖేష్ తనపై చేసిన సంచలన ఆరోపణలపై స్పందించిన మంత్రి కేటీఆర్

కవితకు వ్యతిరేకంగా వున్న ఆధారాలు ఇవ్వాలంటూ ఒత్తిడి తెస్తున్నారంటూ గవర్నర్ కు సుఖేష్ లేఖ

అతని గురించి తనకు తెలియదన్న మంత్రి కేటీఆర్

న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని ట్వీట్

హైదరాబాద్(శుభ తెలంగాణ): రూ. 200 కోట్ల మనీలాండరింగ్ కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న సుకేష్ చంద్రశేఖర్ ... తనపై చేసిన ఆరోపణలపై మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. అసలు తనకు సుకేష్ ఎవరో కూడా తెలియదన్నారు. తానూ ఎప్పుడూ కూడా అతని గురించి వినలేదన్న కేటీఆర్.. అతడు చేసిన హాస్యాస్పదమైన ఆరోపణలు మీడియా ద్వారానే తన దృష్టికి

వివరాలు 2లో..

కరెంట్ తీగలు పట్టుకోండి 24 గంటలు వస్తుందో లేదో తెలుస్తది

- సోనియా ఉచిత విద్యుత్‌కు వ్యతిరేకమంటే రేవంత్ 3 గంటలు అన్నారు: హరీశ్ రావు
- ఉచిత విద్యుత్ వద్దన్న వారిని ప్రజలు రాజకీయంగా సమాధి చేశారని వ్యాఖ్య
- రైతులకు ఏడు గంటల విద్యుత్ కూడా ఇవ్వలేమని నాటి కాంగ్రెస్ సీఎం అన్నారన్న హరీశ్
- బషీర్ బాగ్ కాల్పులకు కేసీఆర్ కు లింక్ చేయడంపై ఆగ్రహం
- విద్యుత్ పై రెఫరెండంకు వెళదామని సవాల్
- మూడు పంటలు.. మూడు గంటలు.. మతం పేరిట మంటలు మూడు పార్టీల నినాదాలని వ్యాఖ్య

హైదరాబాద్(శుభ తెలంగాణ): గతంలో ఉచిత విద్యుత్ వద్దన్న వారిని ప్రజలు రాజకీయంగా సమాధి చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ఉచిత విద్యుత్ కు వ్యతిరేకమని చెబుతున్నారని, కాబట్టి ప్రజలు ఆ పార్టీకి గుణపాఠం చెప్పడం ఖాయమని తెలంగాణ మంత్రి హరీశ్ రావు

వివరాలు 2లో..

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదలీలు..
హైదరాబాద్ కలెక్టర్‌గా అనుదీప్

మర్రి చెనారెడ్డి మానవ నరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గా శశాంక్ గోయల్

క్రీడాల డైరెక్టర్ గా కొర్రా లక్ష్మీ... జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ గా స్నేహ శబరీశ్

గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శిగా నవీన్

వివరాలు 2లో..

గవర్నర్ తమిళసైకి సుఖేష్ చంద్రశేఖర్ లేఖ..
కవిత, కేటీఆర్‌పై సంచలన ఆరోపణలు

హైదరాబాద్(శుభ తెలంగాణ): రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సుఖేష్ చంద్రశేఖర్ మరో సారి తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర రాజన్‌కు లేఖ రాశారు.

వివరాలు 2లో..

పవన్ కళ్యాణ్ ఓ పనికిమాలిన వ్యక్తి

హైదరాబాద్(శుభ తెలంగాణ): మంత్రి రోజా జనసేన పవన్ కళ్యాణ్ పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంస్కారం గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడడం హాస్యాస్పదంగా అనిపిస్తోందని అన్నారు.

వివరాలు 2లో..

హరీష్ రావును కలిసిన రాజాసింగ్.. హాట్ టాపిక్‌గా మారిన భేటీ!

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో రాజకీయాలు రసవతరంగా మారాయి. ఈ తరుణంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ శుక్రవారం మంత్రి హరీష్ రావుతో భేటి అయ్యారు. ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. గోషామహల్ ఎమ్మెల్యే బీజేపీ బహిష్కృత నేత రాజాసింగ్ ఏది చేసినా ఓ సంచలనమే. గత కొంతకాలంగా రాజాసింగ్ సైలెంట్‌గా ఉన్నారు. అప్పుడప్పుడు తనదైన శైలితో చేస్తున్న కామెంట్లతో వార్తల్లో నిలుస్తున్నారు. ప్రస్తుతం రాజకీయాలు వేడెక్కాయ్. ఈ తరుణంలోనే బిజెపి నేతలు కొంతమంది ఇతర పార్టీల్లోకి చేరుతున్నారని ప్రచారం ఉపందుకుంది. ఆ పార్టీలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నా

వివరాలు 2లో..

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదలీలు..

హైదరాబాద్ :తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు చోటు చేసుకున్నాయి. వెయిటింగ్‌లో ఉన్న పలువురు ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వం పోస్టింగ్‌లు ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 31 మంది ఐఏఎస్ అధికారులకు బదలీలు, పోస్టింగ్ లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 1990 బ్యాచ్‌కు సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ శశాంక్ గోయల్‌ను మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్‌గా, యువజన సర్వీసులు, పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శిగా శైలజా రామయ్యర్, ఆయుష్ డైరెక్టర్‌గా దాసరి హరిచందన, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య నియమించారు. తెలంగాణ స్టేట్ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ గా సంగీత సత్యనారాయణ, భద్రాచలం ఐటీడీఏ పీవోగా ప్రతీక్ జైన్, సెర్ప్ సీఈవోగా గౌతమ్, గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శిగా నవీన్ నికోలస్, నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా మంద మకరందు, ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శిగా హరితను నియమించారు. హస్త కళల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గా అలగు వర్షిణి, క్రీడాల డైరెక్టర్ గా కొర్రా లక్ష్మీ, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్ గా హైమావతి, పర్యాటక శాఖ డైరెక్టర్ గా నిఖిల, వ్యవసాయ శాఖ ఉప కార్యదర్శిగా సత్య శారదాదేవి నియమితులయ్యారు. జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ గా స్నేహ శబరీశ్ నియమితులయ్యారు.

హైదరాబాద్ కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ప్రియాంక ఆల, ములుగు కలెక్టర్‌గా ఐలా త్రిపాఠి, పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా ముజమిల్ ఖాన్ నియమితులయ్యారు. వెంకటేశ్ ధోత్రేను మహబూబ్ నగర్ అడిషనల్ కలెక్టర్ గా నియమించారు.

కరెంట్ తీగలు పట్టుకోండి

24 గంటలు వస్తుందో లేదో తెలుస్తది

- మొదటి పేజీ తరువాయి

అన్నారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... పంటలకు విద్యుత్ ఇవ్వడంపై ప్రభుత్వం చేతులెత్తేసిందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని, కానీ కాంగ్రెస్ హయాంలోనే ఇవ్వలేదని విమర్శించారు. రైతులకు 7 గంటల పాటు విద్యుత్ ఇవ్వలేమని నాటి కాంగ్రెస్ సీఎం చేతులెత్తేశారన్నారు. ఇప్పుడు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూడు ఎకరాలకు మూడు గంటల విద్యుత్ చాలని చెప్పారన్నారు. కాంగ్రెస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు నాలుగైదు గంటల విద్యుత్ కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ నేతలు విద్యుత్ పైన ఒక్కో విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. సోనియా గాంధీ అయితే ఉచిత విద్యుత్ కు వ్యతిరేకమని చెప్పారన్నారు. కాంగ్రెస్ ఇష్టారీతిగా మాట్లాడి తన నిజస్వరూపాన్ని బయటపెడుతోందన్నారు. బషీర్ బాగ్ కాల్పులకు కేసీఆర్ కారణమని ఆరోపణలు చేస్తున్నారని, ఇంతకంటే జోక్ ఉంటుందా? అని నిలదీశారు. ఆ రోజు చంద్రబాబు కరెంట్ బిల్లులు పెంచితే కేసీఆర్ వ్యతిరేకించారని తెలిపారు. 2001లో బషీర్ బాగ్ కాల్పులు జరిగిన రోజునే.. నాటి అధికార టీడీపీలో ఉన్న కేసీఆర్ విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా మాట్లాడారన్నారు. డిప్యూటీ స్పీకర్ హోదాలో కేసీఆర్ రైతుల తరఫున చంద్రబాబుకు లేఖ రాశారన్నారు. కానీ కాంగ్రెస్ బషీర్ బాగ్ కాల్పులకు కేసీఆర్ కు లింక్ చేయడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ నేతలు పదవుల కోసం చొక్కాలు మార్చినట్లు పార్టీలు మారిస్తే, కేసీఆర్ పదవులనే వదులుకున్నారన్నారు. కరెంట్ లేదని చెబుతున్న కాంగ్రెస్ నాయకులు కరెంట్ వైర్లు పట్టుకొని చూడాలన్నారు. కాంగ్రెస్ పాలనలో విద్యుత్ ఎలా ఇచ్చారు? ఇప్పుడు బీఆర్ఎస్ పాలనలో విద్యుత్ ఎలా ఉంది? అనే అంశంతో ప్రజల వద్దకు వెళ్దామా? అని సవాల్ చేశారు. వీటిపై ప్రజలను రెఫరెండం కోరుదామా? అని ప్రశ్నించారు. ఈ రోజు కేసీఆర్ నినాదం మూడు పంటలు... కాంగ్రెస్ నినాదం మూడు గంటలు.. బీజేపీ నినాదం మతం పేరిట మంటలు అని వ్యాఖ్యానించారు. ఈ రోజు తెలంగాణ సమాజం దీనిని ఆలోచించాలని సూచించారు. దేశంలో ఏ కాంగ్రెస్ పాలిత లేదా ఏ బీజేపీ పాలిత రాష్ట్రంలోను ఇరవై నాలుగు గంటల విద్యుత్ ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు ఛత్తీస్‌గఢ్ లో ఇరవై నాలుగు గంటల విద్యుత్ కోసం రైతులు ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడటం లేదని, అందుకే తెలంగాణలో విద్యుత్ ను 24 గంటలు ఇవ్వకుండా కుట్రలు చేస్తోందన్నారు. పగటి పూట 9 గంటల విద్యుత్ ఇస్తామని కాంగ్రెస్ 2009లో అధికారంలోకి వచ్చిందని, కానీ ఆ తర్వాత నాటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి 7 గంటల విద్యుత్ కూడా ఇవ్వలేమని చెప్పారన్నారు. ఇన్నేళ్ల బీఆర్ఎస్ పాలనలో కరెంట్ సరిగ్గా రావడం లేదని కాంగ్రెస్ ఎప్పుడైనా అసెంబ్లీలో మాట్లాడిందా? కానీ కాంగ్రెస్ హయాంలో విద్యుత్ మొదటి వాయిదా తీర్మానంగా ఉండేదన్నారు. కాంగ్రెస్ తమ తప్పును ఒప్పు చేసుకోవడానికి కేసీఆర్ పైన ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. బషీర్ బాగ్ కాల్పులు, అవినీతి అంటూ చిల్లర రాజకీయాలు, దివాలాకోరు రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఒక పీసీసీ అధ్యక్షుడిగి ఉండాల్సిన అవగాహన రేవంత్ కు లేదన్నారు. పీసీసీ చీఫ్ ఎంతో బాధ్యతాయుతంగా మాట్లాడాలన్నారు. గతంలో ఉచిత విద్యుత్ వద్దన్న పార్టీలను ప్రజలు సమాధి చేశారని, ఇప్పుడు సోనియా కూడా ఉచిత విద్యుత్ కు వ్యతిరేకమని చెబుతున్నారని, మీకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

మాతృభూమి అభివృద్ధికోసం తపించే మీరే మాకు స్ఫూర్తి

- మొదటి పేజీ తరువాయి

కాపాడేలా వ్యవహరిస్తున్నారని కిషన్ రెడ్డి ప్రశంసించారు. మీ కారణంగా భారతదేశ గౌరవం పదింతలైందని ప్రవాసీయులతో ఆయన అన్నారు.

గతంలో ఉన్న పరిస్థితులతో పోల్చుకుంటే.. నేడు భారతదేశం ఎన్నో రెట్లు ముందడుగేస్తోందన్న కిషన్ రెడ్డి.. ప్రపంచమంతా ఇవాళ ఆర్థికమాంద్యం ప్రభావంలో ఉంటే.. భారతదేశం మాత్రం దీని కోరల్లో చిక్కుకోకుండా స్థిరమైన అభివృద్ధితో ముందుకెళ్తోందన్నారు. నరేంద్రమోదీ సర్కారు అవలంబిస్తున్న విధానాల కారణంగానే.. భారతదేశం కరోనా సమయంలోనూ స్థిరంగా ఉందన్నారు.

ప్రపంచ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిన భారతదేశానికి.. ఏటా 3 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు భారతదేశానికి వస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. 2014-15లో ఉన్న విదేశీ మారక నిల్వలు (45.15 బిలియన్ డాలర్లు)తో పోలిస్తే.. మే, 2023 నాటికి దేశంలో 600 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలున్న విషయాన్ని కేంద్రమంత్రి గుర్తుచేశారు. 2022-23లో వాణిజ్య, సేవల ఎగుమతుల విలువ 750 మిలియన్ డాలర్లు దాటిన విషయాన్నీ కిషన్ రెడ్డి ప్రస్తావించారు.

ప్రధానమంత్రి మోదీ గారు.. 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర భారత్' నినాదాన్ని ఇచ్చినపుడు దేశంలోని చాలా మంది మేధావులు, విపక్ష నేతలు వ్యంగ్యంగా మాట్లాడిన విషయాన్ని గుర్తుచేస్తూ.. మోదీ గారు తీసుకున్న నిర్ణయం కారణంగా.. 2014లో దేశంలో శూన్యంగా ఉన్న మొబైల్ ఎగుమతులు ఇవాళ రూ.43,500 కోట్లు దాటిన విషయాన్ని కిషన్ రెడ్డి తన ప్రసంగంలో ప్రస్తావించారు. సేవల రంగంలోనూ భారత్ సత్తాచాటుతోందన్నారు.

స్టార్టప్ లకు ప్రోత్సాహం, కారణంగా ప్రపంచ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్ ను భారతదేశ నిర్మించుకుందన్నారు. ఇందులో 85వేల స్టార్టప్‌లు ఉన్నాయన్నారు. దేశంలో 100కు పైగా యూనికార్న్లు ఉన్నాయని, వీటి విలువ 350 బిలియన్ డాలర్లకు పైమాటే అని కిషన్ రెడ్డి గుర్తుచేశారు.

14 కీలక రంగాలకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు (%ూూ×%)లు ఇవ్వడం తదితర కార్యక్రమాల కారణంగా.. ఈ దశాబ్దిని భారతదేశం 'టెక్ డెకేడ్' (టెకేడ్) మార్చుకునే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. వివిధ అంతర్జాతీయ అభివృద్ధి సూచీల్లోనూ భారతదేశం 2014తో పోలిస్తే అత్యుత్తమ ర్యాంకింగ్స్ తో ముందుకెళ్తోందన్నారు.

కరోనా మహమ్మారి ప్రభావం సమయంలో.. ఆ తర్వాత ప్రపంచంలోని నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల సందర్భంలోనూ భారతదేశం ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా.. స్థిరమైన అభివృద్ధిని సాధిస్తోందన్నారు.

కరోనానంతర పరిస్థితుల్లో భారత పర్యాటక రంగం, ఆతిథ్య పరిశ్రమ అభివృద్ధి బాట పడుతుండటాన్ని గుర్తుచేస్తూ.. గతంలో ప్రధానమంత్రి చెప్పినట్లుగా.. ఒక్కో ప్రవాసీ భారతీయుడు కనీసం ఐదుగురు భారతీయేతర మిత్రులను మనదేశంలో పర్యటించేందుకు ప్రోత్సహించాలన్న విషయాన్నీ కిషన్ రెడ్డి ప్రస్తావించారు.

మరో అడుగు ముందుకేసి.. భారతదేశంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా.. భారతీయేతర మిత్రులను ప్రోత్సహించాలని కేంద్రమంత్రి సూచించారు.

ప్రస్తుతం ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న మనం.. వచ్చే 25 ఏళ్లలో దేశాన్ని విశ్వగురుగా నిలబెట్టేందుకు భారతీయులతోపాటు.. ప్రవాసీయులు కూడా మరింత దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి అన్నారు.

1994లో యువ రాజకీయ నాయకులుగా నేటి ప్రధాని శ్రీ నరేంద్ర మోదీతో కలిసి టూర్ చేసిన సందర్భాన్ని కిషన్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. శ్రీ అనంతకుమార్ కూడా తమతోపాటుగా ఆ టూర్ లో ఉన్నారన్నారు. వైట్ హౌజ్ ముందు నిలబడి ఫొటో దిగిన సందర్భాన్నీ ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో న్యూయార్క్ లో భారత కాన్సుల్ జనరల్ శ్రీ రణధీర్ జైస్వాల్, డిప్యూటీ కాన్సుల్ డాక్టర్ వరుణ్ జెఫ్, భారత టూరిజం డీజీ శ్రీమతి మనీషాతోపాటుగా పలువురు భారత ప్రభుత్వ అధికారులు, పెద్దసంఖ్యలో ప్రవాసీయులు పాల్గొన్నారు.ఇవాళ సాయంత్రం (భారతకాలమానం ప్రకారం 14వ తేదీ అర్ధరాత్రి తర్వాత) ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో హైలెవల్ పొలిటికల్ ఫోరం (%ుూాఫీ%) వేదికగా వివిధ దేశాల ప్రజాప్రతినిధులు, ప్రపంచ పర్యాటక రంగ ప్రముఖులను ఉద్దేశించి కిషన్ రెడ్డి ప్రసంగించనున్నారు.

గవర్నర్ తమిళసైకి సుఖేష్ చంద్రశేఖర్ లేఖ..

- మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మంత్రి కేటీఆర్‌పై సుఖేష్ చంద్రశేఖర్ మరో సంచలన లేఖ రాశారు. నా వద్ద ఉన్న ఆధారాలు ఇవ్వాలని కవిత, కేటీఆర్ తరఫు సన్నిహితులు ఒత్తిడి తెస్తున్నారు. కవితకు వ్యతిరేకంగా ఈడీకి ఇచ్చిన స్టేట్‌మెంట్లలోని ఎవిడెన్స్ ఇవ్వమని అడుగుతున్నారు. ఆధారాలు ఇస్తే రూ.100 కోట్ల నగదు, శంషాబాద్ వద్ద భూమి, అసెంబ్లీ సీట్ ఇస్తామని ఆశపెడుతున్నారు. దాదాపు 200 కోట్ల రూపాయల లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు నా వద్ద ఉన్నాయి. కవితకు నాకు మధ్య జరిగిన వాట్సాప్ చాట్ అంతా రికార్డింగ్ ఉంది. ఈ ఆధారాలని ఇప్పటికే ఈడీకి 65 -బి సర్టిఫికెట్ రూపంలో ఇచ్చేశా. కవిత నుంచి రూ.15 కోట్ల నగదు తీసుకొని అరవింద్ కేజ్రీవాల్ తరఫు వారికి అందజేశా. ఈ అంశాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని కోరుతున్నా" అంటూ గవర్నర్ తమిళసైకు సుఖేష్ చంద్రశేఖర్ లేఖ రాశారు...

సుఖేష్ ఎవడో కూడా తెలియదు..

- మొదటి పేజీ తరువాయి

వచ్చాయన్నారు. సుకేష్ వ్యాఖ్యలపై న్యాయపరంగా గట్టి చర్యలు తీసుకుంటామని కేటీఆర్ తన ట్విట్టర్ లో పేర్కొన్నారు. అతడు చేసినవి మతిలేని ఆరోపణలని అన్నారు కేటీఆర్ . సుకేష్ లాంటి నేరస్తుడు, మోసగాడు చేసిన అడ్డగోలు వ్యాఖ్యలను మీడియాలో ప్రసారం చేసే ముందు లేదా ప్రచురించే ముందు జాగ్రత్తగా ఆలోచించుకోవాలని మీడియాకు మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

గవర్నర్ కు సంచలన లేఖ

తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్‌కు సుకేష్ చంద్రశేఖర్ లేఖ రాశారు. ఈ లేఖలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, మంత్రి కేటీఆర్ లపై సంచలన ఆరోపణలు చేశారు. తన వద్ద ఉన్న ఆధారాలు ఇవ్వాలని కవిత, కేటీఆర్ సన్నిహితులు తనపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ఆధారాలు ఇస్తే రూ.100 కోట్ల నగదు, శంషాబాద్ వద్ద భూమి, అసెంబ్లీ సీట్ ఇస్తామని ఆశపెడుతున్నారని సుకేష్ ఆ లేఖలో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవితకు వ్యతిరేకంగా ఈడీకి ఇచ్చిన స్టేట్‌మెంట్లలోని ఎవిడెన్స్ ఇవ్వమని అడుగుతున్నారు. దాదాపు 200 కోట్ల రూపాయల లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని, కవితకు తనకు మధ్య జరిగిన వాట్సాప్ చాట్ అంతా రికార్డింగ్ ఉందన్నారు సుకేష్. ఈ ఆధారాలని ఇప్పటికే ఈడీకి 65 -బి సర్టిఫికెట్ రూపంలో ఇచ్చేశానని, కవిత నుంచి రూ.15 కోట్ల నగదు తీసుకొని అరవింద్ కేజ్రీవాల్ తరఫు వారికి అందజేశానని, ఈ అంశాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని కోరుతున్నట్టుగా గవర్నర్ కు రాసిన లేఖలో పేర్కొన్నారు సుకేష్.

ఇస్రో శాస్త్రవేత్తల స్ఫూర్తికి, చాతుర్యానికి వందనం చేస్తున్నా

హైదరాబాద్ : :చంద్రయాన్-3 ఎలాంటి ఆటంకాలు లేకుండా కక్ష్యలోకి ప్రవేశించడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ విజయం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు తెలిపారు. భారత అంతరిక్ష పరిశోధన రంగం చరిత్రలో ఇది కొత్త అధ్యాయం అని అభివర్ణించారు. ప్రతి భారతీయుడి కలలు, ఆశయాలను ఉన్నతం చేసే ఘట్టం అని పేర్కొన్నారు. ఈ ఘనవిజయం మన శాస్త్రవేత్తల అంకితభావానికి నిదర్శనం అని ప్రధాని మోదీ కొనియాడారు. శాస్త్రవేత్తల స్ఫూర్తికి, చాతుర్యానికి వందనం చేస్తున్నానని తెలిపారు. చంద్రయాన్-3 ప్రయోగంపై కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ కూడా హర్షం వ్యక్తం చేశారు. దేశానికి ఇది గర్వించదగిన రోజు అని పేర్కొన్నారు. చారిత్రాత్మక ఘట్టంలో భాగస్వామ్యం అయ్యామని తెలిపారు. దేశ సాంకేతిక అభివృద్ధికి ఇది తార్కాణం అని వివరించారు.

దేశం గర్వపడేలా చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్టు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. ఇస్రో శక్తి సామర్థ్యాలు పెంచిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్టు పేర్కొన్నారు.

ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ

- మొదటి పేజీ తరువాయి

భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. ఆ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ చేతుల మీదుగా 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ద లెజియన్ ఆఫ్ ఆనర్'ను అందుకున్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం పారిస్ చేరుకున్న మోదీకి రెడ్ కార్పెట్ స్వాగతం లభించింది. నేడు జరగనున్న ఫ్రెంచ్ నేషనల్ డే వేడుకలకు మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

ఫ్రాన్స్ పురస్కారాన్ని అందుకుంటున్న మోదీ ఫొటోలను విదేశాంగశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి ట్వీట్ చేశారు. పురస్కారం అందుకున్న అనంతరం మోదీ మాట్లాడుతూ భారత ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపినట్టు బాగ్చి పేర్కొన్నారు. అంతకుముందు మాక్రాన్, ఆయన భార్య, ప్రథమ పౌరురాలు బ్రిగెట్టి మాక్రాన్ మోదీకి ప్రత్యేక విందు ఇచ్చారు.

విజయవంతంగా కక్ష్యలోకి చంద్రయాన్-3

- మొదటి పేజీ తరువాయి

సాఫీగా పూర్తి చేసింది. అనుకున్న సమయానికే చంద్రయాన్-3ని నిర్దేశిత కక్ష్యలోకి విడుదల చేసింది. ఎల్వీఎమ్3-ఎం4 రాకెట్ నుంచి చంద్రయాన్-3 ప్రొపల్షన్ మాడ్యూల్ విజయవంతంగా విడిపోయింది. దాంతో ఇస్రో శాస్త్రవేత్తల్లో సంబరాలు మిన్నంటాయి. తమ కృషి ఫలించినందుకు ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ హర్షం వ్యక్తం చేశారు. ఎల్వీఎమ్3-ఎం4 రాకెట్ చంద్రయాన్-3ని భూకక్ష్యలోకి చేర్చిందని వెల్లడించారు. ఇది క్రమంగా కక్ష్యను విస్తరించుకుంటూ చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశిస్తుందని వివరించారు. 40 రోజుల ప్రయాణం అనంతరం ఈ చంద్రయాన్-3 లోని ల్యాండర్ జాబిల్లిపై దిగనుందని తెలిపారు. ప్రస్తుతం చంద్రయాన్-3 జాబిల్లి దిశగా వెళుతోందని చెప్పారు.

సుప్రీంకోర్టుకు మరో ఇద్దరు కొత్త న్యాయమూర్తులు

హైదరాబాద్ :సుప్రీంకోర్టుకు కొత్తగా నియమితులైన ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎస్.వెంకటనారాయణ భట్టి ప్రమాణ స్వీకారం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఢిల్లీలోని సుప్రీంకోర్టు ఆడిటోరియంలో ప్రమాణస్వీకారం చేయించారు. సుప్రీంకోర్టు సంఖ్యాబలం 34 కాగా, కొత్తగా ఇద్దరు న్యాయమూర్తుల రాకతో జడ్జీల సంఖ్య 32కు చేరింది. మరో రెండు ఖాళీలు ఉన్నాయి. కాగా, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసిన జస్టిస్ భుయాన్, కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసిన వెంకటనారాయణకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా సర్వోన్నత న్యాయస్థానం కొలీజియం సిఫారసు చేసింది. వీరి పదోన్నతికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

తెలుగువారైన జస్టిస్ ఎస్.వెంకటనారాయణ భట్టి 1962 మే 6న ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా మదనపల్లెలో జన్మించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జిగా పని చేసిన ఆయన 2019లో కేరళ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఈ ఏడాది జూన్ 1 కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 1964 ఆగస్టు 2న జన్మించిన జస్టిస్ ఉజ్జల్ భుయాన్ గౌహతి హైకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. గతేడాది జూన్ 29న తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. గతంలో ముంబై హైకోర్టు జడ్జిగా ఆయన సేవలందించారు.

హరీష్ రావును కలిసిన రాజాసింగ్.. హాట్ టాపిక్‌గా మారిన భేటీ!

- మొదటి పేజీ తరువాయి

తరుణంలోనే మంత్రి హరీష్ రావును బీజేపీ బహిష్కృత నేత, ఎమ్మెల్యే రాజాసింగ్ కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీలో చేరుతారా.. ఇంకేమైనా కారణాలు ఉన్నాయా... అనేది హాట్ టాపిక్‌గా మారింది.

ఇప్పటికే బీజేపీకి బీఆర్ఎస్ మీటింగ్‌గా మారిందని కాంగ్రెస్ ఆరోపిస్తున్న నేపథ్యంలో రాజాసింగ్ మంత్రి హరీష్ రావుతో భేటి కావడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకాలం లేనిది ఎన్నికల ముందు ఒక్కసారిగా కలవడం చర్చనీయాంశమైంది. బీజేపీ నేతలు ఇప్పటికే పార్టీని వీడుతున్నారని ప్రచారం ఊపు అందుకున్న తరుణంలో రాజాసింగ్ బీఆర్ఎస్ మంత్రితో భేటీ అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ వర్గాల్లో చర్చనీయాంశం అయింది......

పవన్ కళ్యాణ్ ఓ పనికిమాలిన వ్యక్తి

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా శృంగార తార, బాలీవుడ్ భామ సన్నీ లియోన్ తో పవన్ ను పోల్చారు. సంస్కారం గురించి పవన్ మాట్లాడుతుంటే సన్నీ లియోన్ వేదాలు వల్లించినట్టుందని ఎద్దేవా చేశారు. అమరావతి లో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, పవన్ ఎవరి మాటా వినడని, అందుకే భార్యలు కూడా వదిలేశారని ఆయనను సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక పనికిమాలిన వ్యక్తి అని, కరోనా సంక్షోభం సమయంలో హైదరాబాద్ లో దాక్కున్నారని ఘాటుగా విమర్శించారు. ఎంతసేపూ చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టును చదవడమే పవన్ పని అని పవన్ ను తిట్టి పోశారు. మా అమ్మను తిట్టారు, నా పెళ్లాన్ని తిట్టారు, నా పిల్లలను తిట్టారు అనే ఏడుపు తప్ప పవన్ మరో మాట మాట్లాడడంలేదని రోజా పేర్కొన్నారు. చంద్రబాబు పూనిన చంద్రముఖిలా పవన్ రెచ్చిపోతున్నారని వ్యాఖ్యానించారు...

మానవత్వంతో సహాయం చేయండి... నిరుపేద కుటుంబం, ప్రాణాన్ని కాపాడండి...

please help

Merugumalla Raaj
9951820418
Phone Pay
Google Pay
Paytm

State Bank of India
A/C No: 62473208307
SBIN0015352
NAKIRRKAL BRANCH

ఎల్బీనగర్, జులై 14, శుభ తెలంగాణ : వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన నీరుపేద కుటుంబం నక్క సురేష్ కి కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్ జరిగి తలకి తీవ్రమైన దెబ్బ తగిలి కోమాలో ఉన్నాడు. భార్య ప్రస్తుతం గర్భవతి, చేతిలో రూపాయి లేదు అయ్యో అని దగ్గరకి వచ్చి సాయం చేసేవారు కరువయ్యారు రెక్కాడితే డొక్కాడే కుటుంబం వారిది వీరి సమస్య విన్నాక మనసు చలించి ప్రాణ దాతలు ఫౌండేషన్ తరుపున మాకు తోచినంత సహాయం అందించాలని స్వచ్ఛందముగా ముందుకు వచ్చాము కావునా మీరు కూడా మీకు తోచినంత సహాయం అందించాలని ప్రాణదాతల ఫౌండేషన్ చైర్మన్ మేరుగుమల్ల రాజ్ ఈ క్రింది నెంబర్ కు 9951820418 కి ఫోన్ పే, గూగుల్ పే, పేటియం చేయగలరు.

అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ను అకస్మికతనిఖీ...

రాచకొండ సిపి డిఎస్. చౌహాన్..

ఎల్బీనగర్, జులై 14, శుభ తెలంగాణ : అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ను రాచకొండ సిపి డిఎస్. చౌహాన్ ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్లోని రిపోర్ట్ అయిన నేరాలను, పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు, మొత్తం పోలీస్ స్టేషన్ నిర్వహణ మొదలగు అన్ని విషయాలను ఇన్స్పెక్టర్ ఏ. మన్మోహన్ అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లోని సబ్ ఇన్స్పెక్టర్లు కరుణాకర్ రెడ్డి, కిషన్, వెంకట్రాంరెడ్డి, సునీల్ కుమార్ ల యొక్క కేసుల పనితీరు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. కమిషనర్ తో పాటు ఎల్బీనగర్ డిసిపి సాయి శ్రీ ఉన్నారు అని అబ్దుల్లాపూర్మెట్ ఇన్స్పెక్టర్ ఏ. మన్మోహన్ తెలిపారు.

బయో - స్టిమ్యులెంట్ ఉత్పత్తుల అక్రమతయారీ వ్యక్తి రిమాండ్...

ఎల్బీనగర్, జులై 14, శుభ తెలంగాణ : ఎల్బీనగర్ ఎస్వోటీ బృందం, అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు, వ్యవసాయ అధికారితో కలసి అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇనాంగూడలోని బయో స్టిమ్యులెంట్ తయారీ యూనిటీపై దాడి చేశారు. వివిధ పేర్లతో చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకుండా బయోఉద్దీపన ఉత్పత్తులను అక్రమంగా తయారు చేస్తుంది. అనుమతి లేకుండా ఎంఐ అగ్రీ ఉత్పత్తులు, గ్లోబల్ అగ్రి సొల్యూషన్స్, మైత్రి అగ్రి కిమ్, సన్ షైన్ క్రాప్ కేర్ %ం% కీసర్ ఆగ్రో కెమికల్స్, బయో - స్టిమ్యులెంట్ ఉత్పత్తుల అక్రమతయారీ స్వాధీనం చేసుకున్నారు అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరపరిచి జ్యుడీషియల్ రిమాండ్కు తరలించాము అని అబ్దుల్లాపూర్మెట్ ఇన్స్పెక్టర్ మన్మోహన్ తెలిపారు.

STPC చైర్మన్ మఠం బిక్షపతి గారికి ఘన సన్మానం

శుభ తెలంగాణ :తెలంగాణ రాష్ట్ర జడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు, అందోల్ జడ్పిటిసి ఖాదిరాబాద్ రమేష్ గారు,%దీ=ూ% పార్టీ నాయకులు వీరభద్రరావు గారు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకం అయిన మఠం బిక్షపతి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైనందుకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఫలితం ఎప్పుడైనా దక్కుతుందని, ఎన్నో సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ కోసం ఎనలేని సేవలు అందించిన బిక్షపతి గారికి, రాష్ట్రస్థాయి చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో ఇంకా మరెన్నో పదవులు అధిరోహించాలని జడ్పిటిసి రమేష్ గారు ఉన్నారు

స్వీప్ కార్యకలాపాలను విస్తృతపరచాలి..

- జిల్లా కలెక్టర్ శశాంక
- పకడ్బందీగా ఓటరు జాబితా రూపకల్పన..... రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి
- అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన ఓటు హక్కు కల్పించాలి
- ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల ధృవీకరణ పకడ్బందీగా ఉండాలి

మహబూబాబాద్, డోర్నకల్ జులై,14. శుభ తెలంగాణ :జిల్లాలో డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ శశాంక నివేదించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై సమీక్షా సమావేశం 2023 – అవగాహన, ఈ.వి.ఎం. లు, వి.వి. ప్యాట్ ల ఉపయోగం కోసం డిజిటల్ ఔట్రీచ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో ఐ డి ఓ సి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ అధికారులతో కలెక్టర్ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రెండవ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల ముందు వచ్చిన ప్రతి దరఖాస్తు స్క్రూటినీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలన చేపట్టాలని ఆదేశించామన్నారు ఇంటికి 6 కంటే అధికంగా ఉన్న ఓటర్ల వివరాల ధృవీకరణను పూర్తి చేయాలని తెలిపారు. ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాల కు గల కారణాలను విశ్లేషిస్తున్నామన్నారు ఫోటో సిమిలర్ ఎంట్రీ, డబుల్ ఎంట్రీ తొలగిస్తున్నామన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే నేపథ్యంలో వచ్చిన దరఖాస్తులు, ఆన్ లైన్ ద్వారా ఫారం 6, ఫారం 7, ఫారం 8 క్రింద వచ్చిన దరఖాస్తులను జూలై 27 నాటికి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయిస్తామన్నారు. నియోజకవర్గ వారీగా వాహనాలు ఏర్పాటు చేసి ప్రతి గ్రామం, ఆవాసాల వారీగా పర్యటించి ఈవిఎం, వివిప్యాట్ యంత్రాల వినియోగం పై అవగాహన కల్పించేందుకు, సెప్టెంబర్ నాటికి జిల్లా వ్యాప్తంగా ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజు మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద భారత ఎన్నికల సంఘం నిర్దేశాల మేరకు ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని మౌళిక వసతులు ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపుల ఏర్పాటు, లైటింగ్, త్రాగునీరు, అవసరమైన ఫర్నీచర్, పురుషులకు, స్త్రీలకు ప్రత్యేకంగా టాయిలెట్లు, ఇతర సదుపాయాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఓటర్ల సంఖ్య ఎక్కువ ఉంటే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్లకు అనుకూలంగా పోలింగ్ కేంద్రం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బంది, అందుబాటులో ఉన్న సిబ్బంది, వారికి శిక్షణ తదితర అంశాల సమాచారంతో ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. జిల్లాలో జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో ఈవిఎం, వివిప్యాట్ వినియోగం పై విస్తృతఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశం నుంచి జూలై 28 నుంచి స్విప్ కార్యక్రమాలు విస్తృతం చేయాలని, స్విప్ కార్యక్రమాల నిర్వహణపై రాజకీయ పార్టీలకు సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవో లు కొమురయ్య రమేష్ తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు .

కార్మికులు సమ్మె చేయడం రాజ్యాంగం కల్పించిన హక్కు

- తొమ్మిదో రోజుకు చేరుకున్న పంచాయతీ కార్మికుల సమ్మె
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయి
- సమ్మెకు వివిధ పార్టీ నాయకులు పలువురు మద్దతు

ఇబ్రహీంపట్నం జూలై 14 శుభ తెలంగాణ : మంచాల మండల కేంద్రంలో సి ఐ టీ యు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ అద్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె నేడు 9 వ రోజుకు చేరింది. దీక్ష శిబిరం వద్దకు వచ్చి కార్మికుల సమ్మె కు సంఘీభావంగా మాట్లాడుతూ కార్మికులకు సమ్మె రాజ్యాంగం కల్పించిన హక్కు అని కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఏ ఐ టీ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు,ఇబ్రహీంపట్నం కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంకు మురళి విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు వారి న్యాయబద్ధమైన హక్కుల సాధన కోసం గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు సమ్మె చేస్తున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వ%శీ% స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు . తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం చేస్తున్న పోరాటంలో ఎవరికి భయపడవలసిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టీ యు జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, సి పి ఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి పూల యాదయ్య, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం మండల నాయకులు మాధవి, శంకరయ్య, ఎన్ సురేష్ యాదయ్య, జంగయ్య, పి శంకరయ్య, చెన్నయ్య, శాలమ్మ, కుమార్, రోసమ్మ,జ్యోతి,స్వరూప, సుజాత, దర్శన్, వెంకటయ్య, అర్జున్, రెడియ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలపై కురవడిన పర్యవేక్షణ..

శుభ తెలంగాణ : కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని పాఠశాలలో కనీస సౌకర్యాలు లేవని ఎంపీపీ కవిత విజయ్ అన్నారు . ఆమె మాట్లాడుతూ పిట్లం మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న అనేది బహిరంగ రహస్యం మండల కేంద్రంలోని పలు పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని .పాఠశాలలో కనీస సౌకర్యాలు లేవని పాఠశాలలలో క్వాలిఫై టీచర్లు లేరని పాఠశాలలో ప్లేగ్రౌండ్స్ లేవని పాఠశాలల బస్సులకు ఫిట్నెస్ లేవని పాఠశాల తరగతి గదిలలో కనీసం సెక్షన్లు కూడా ఏర్పాటు చేయకుండా ఒకే గదిలో సుమారుగా వందల వందల సంఖ్యలో విద్యార్థులు కూర్చోబెట్టి విద్యాబోధన చేస్తున్నారని పాఠశాలలో కనీస అర్హత కలిగిన చదువుతో కూడిన టీచర్లు లేకపోవడంతో విద్యార్థులకు బోధన సరిగా జరగడం లేదని తెలుస్తుంది. పాఠశాలల్లో విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమని పట్టి క్రీడలు ఆడడానికి ప్రతి పాఠశాలలో ప్లేగ్రౌండ్ ఉండవలసిన అవసరం ఎంతైనా ఉన్నప్పటికీ ఏ పాఠశాలలలోనూ ప్లే గ్రౌండ్ లేకపోవడం శోచనీయం. ప్రైవేటు పాఠశాలలపై పర్యవేక్షణ చేయవలసిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఎంతో సోషనీయం ప్రైవేట్ పాఠశాల యజమానులు ఇచ్చే ముడుపులకు ఆశపడి పాఠశాలలో వసతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని కూడా పట్టించుకోకుండా అధికారులు ఉండడం చాలా దారుణం .పాఠశాలలో ఉపయోగించే బస్సులు ఫిట్నెస్ సర్టిఫికెట్లు లేకపోవడం వలన ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే అట్టి ప్రమాదానికి ఎవరూ బాధ్యులు అనేది చర్చనీయాంశంగా మారింది. ఇకనైనా ప్రైవేటు పాఠశాలలపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు.

పది లక్షల చెక్కు అందజేసిన తపాలా సూపరింటెండెంట్



శుభ తెలంగాణ :సూర్యాపేట జిల్లా మద్దిరాల రెడ్డీగూడెం ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించిన బెడిద సతీష్ సతీమణి శ్రీలత కి తపాలా సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు 10 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లో పలు స్కీమ్ ల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ గౌని సురేష్ , ఐపిపిబి చీఫ్ మేనేజర్ భాస్కర నాయక్ ,ఐ పి పి బీ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ శ్రీ కళ్యాణ్,పోస్టల్ సిబ్బంది మెయిల్ ఓవర్ సీర్ కే అంజనేయులు మరియు రెడ్డిగూడెం గ్రామ పోస్ట్మాస్టర్ పులి గౌతమ్ బీపీఎం లు,ఏబీపీఎం లు మరియు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం.... బలగం

ఇబ్రహీంపట్నం జూలై 14 శుభ తెలంగాణ : బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం... బలగం..అని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ బందె రవికిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యకర్తలు గ్రామంలోని పార్టీ బలోపేతం, ఇతర సమస్యలు, తదితర అంశాలు ఎమ్మెల్యేకి వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టపరచడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామస్థాయిలోని ప్రతి ఒక్కరు సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుర్మిద్ద ఎన్నికల ఇంచార్జి మడుపు వేణుగోపాల్ రావు, బొర్ర రమేష్ (టిల్లు), బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సభావత్ భీమ్ రావు నాయక్, పి. కృష్ణ, యువనాయకులు అబ్దుల్ ముజిబ్, తెల్గమల్ల శ్రీనివాస్, పంది రమేష్, పంది వెంకటేష్, బి. శ్యామ్, రామకృష్ణ, అంజన్, తాండ్ర రమేష్, సురిగి శ్రీను, నీలం మధు, సురిగి శివ గౌడ్, పంది అరవింద్, వలబోత్ శేఖర్, కళ్లేపల్లి కిరణ్ తదితరులున్నారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శనివారం | మేడ్చల్
15 జూలై 2023
www.subhatelangana.in

పంచాయతీ కార్మికుల సమ్మెకు సీపీఎం పార్టీ మద్దతు

ఇబ్రహీంపట్నం జూలై 14 శుభ తెలంగాణ :సిఐటియు ఆధ్వర్యంలో తొమ్మిది రోజు గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల రాష్ట్రవ్యాప్త సమ్మెకు సీపీఎం పార్టీ మండల కమిటీ తరపున పూర్తిగా మద్దతు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా

సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి హాజరై మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సమ్మెకు మద్దతు తెలిపి మధుసూదన్ రెడ్డి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మిట్ చేసి, వేతనాలు పెంచాలన్నారు. అనేక సంవత్సరాలుగా గ్రామాలలో సేవ చేస్తున్న సిబ్బందికి తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయాలి. 11వ పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19000/- వేతనం చెల్లించాలి. ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామ పంచాయతీ సిబ్బందికి కేటగిరి వారిగా వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి ప్రభుత్వమే 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి. పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూటీ, గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆదివారం, పండగ సెలవులు, జాతీయ సెలవు దినాలను అమలు చేయాలి. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. ఎనిమిది గంటల పనిదినాలను అమలు చేయాలని వారు తెలిపారు. చట్టబద్ధంగా చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నానక్ నగర్ సర్పంచ్ దంతుక పెద్దయ్య, ఉప సర్పంచ్ కావాలి జగన్,తావు నాయక్, వినోద్ కుమార్, సిఐటియు కన్వీనర్ చందు నాయక్, జంగయ్య,విప్లవ్ కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

శుభ తెలంగాణ :చింతపల్లి మండల కేంద్రంలోని నడుస్తున్న పాఠశాల లో ప్రభుత్వ నియమ నిబంధనలు ఏమాత్రం అమలు చేయకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలిలి -ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు

నాడు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ నియమ నిబంధనలు ఏమాత్రం అమలు చేయకుండా వారి పై చర్యలు తీసుకోవాలని చింతపల్లి ఎంఈఓ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చారు వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ కనీస మౌలిక వసతులు కల్పించకుండా కనీసం మరుగుదొడ్లు ,మూత్రశాలలు, లేకుండా నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సురిగి వినయ్ ,బొడ్డుపల్లి అర్జున్, జిల్లా సమితి సభ్యులు వట్టికోటి శ్రీకాంత్, డివిజన్ సహాయ కార్యదర్శి ఎనిమల సాయి, కోశాధికారి వట్టెపు శివకుమార్,మండల కార్యదర్శి వలవొజు శివ తదితరులు పాల్గొన్నారు

బిఆర్ఎస్ పార్టీలోకి పుసల సంఘం నేతల చేరికలు

ఇబ్రహీంపట్నం జూలై 14 శుభ తెలంగాణ :యాచారం మండలం నానక్ నగర్ గ్రామానికి చెందిన పుసల సంఘం జిల్లా నేతలు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని కేసీఆర్ చేసే అభివృద్ధి అలాగే అన్ని వర్గాల అభివృద్ధి పాటుపడుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని చూసి శుక్రవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో పుసల సంఘము జిల్ల ఉపాధ్యక్షుడు పొలెపల్లి కోటయ్యను పార్టీలొకి కండువా కప్పి చేర్చుకోవడం జరిగింది.ఇబ్రహీంపట్నం శరవేగంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్వర్యంలో అభివృద్ధిలో దుసుకపొతుంది.అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడె పార్టీ టిఆర్ఎస్ పార్టీ.త్వరలో జరిగె ఎన్నికలలో పార్ది అత్యధిక స్తానలలొ గెలిచి అదికారన్ని నిలబెట్టుకుంది అని అలగే దాదపు లక్ష మెజర్టి తొ మంచిరెడ్డి కిషన్ రెడ్డి విజయం సాధిస్తాడని బీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లొ నానక్ నగర్ పార్టి ఇన్ చార్జ్ మడుపు వెణుగొపాల్ రావు,మాజి జెడ్పీటీసీ రాంచంద్రయ్య,ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ యువ నాయకులు బొర్ర రమెష్ (టిల్లు) ,గ్రామ కమిటి అద్యక్షలు నర్సింహ్మ తొ పాటు గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గేదె విషయంలో పరస్పర దాడి

శుభ తెలంగాణ :

యద్లపాడు:వీధిలో గేదెను కట్టిన విషయంలో ఇరువర్గాలు పరస్పరం దాడులకు పాల్పడిన సంఘటన ఉన్నవలో చోటుచేసుకుంది. యద్లపాడు మండలం ఉన్నవ గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లే మార్గంలో గ్రామానికి చెందిన ఉన్నవ శ్రీనివాసరావు గేదెను కట్టి వేయగా తాడుకట్టు ఊడిపోవడంతో అటుగా వెళుతున్న ఓ మహిళను గేదె పొడవడంతో కిందపడిపోయింది. మహిళ కుమారుడు వేణుకు, శ్రీనివాసరావు ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. పరస్పర ఫిర్యాదులపై కేసు నమోదైంది.

ఇర్విన్ కొత్త మండలం పై అపోహాలు వద్దు

రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆర్కపల్లి ఉంది అపుడు మాకు ఇర్విన్ వద్దు అనలేదు వాళ్ళు,ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ప్రభుత్వ పాఠశాలను బ్రాహ్మణపల్లి వాళ్లు వాడుకుంటారు, బ్రాహ్మణపల్లి ఎక్కువ రెవెన్యూ ఇర్విన్ లోనే ఉంది.వీటన్నిటికీ ఉపయోగపడ్డ ఇర్విన్ మండలం అయితే ఇందులో ఉండటానికి ఇబ్బంది వస్తుందంట ఇదేమి విడ్డురమో అర్థం కావట్లేదు,ఇన్ని రోజులు ఇర్విన్ గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న నల్లచెరువు వాళ్ళు అన్నిటికీ ఇర్విన్ కి వచ్చిన వాళ్ళు ఇపుడు మండలం అయితుంటే మేము ఇందులో కలువము అంటున్నారు.పొద్దున్నే లేచినప్పట్టి నుండి రాత్రి వరకు ఇర్విన్ లో ఉండే కొన్ని తాండల వాళ్ళు కూడా ఇర్విన్ లో మా ఊరు కలుపొద్దు అని అంటున్నారు,ఇర్విన్ ను అన్ని రకాలుగా రాజకీయంగా,ఆరోగ్యపరంగా, రెవెన్యూ పరంగా,బ్యాంక్ పరంగా,వ్యాపార పరంగా ఉపయోగించుకున్న వాళ్ళు కూడా ఇపుడు మండల కేంద్రం అయితుంటే విషం కక్కుతున్నారు. లిమండల కేంద్రం అయితే ఇర్విన్ మరింత అభివృద్ధి చెందుతుందని,ప్రస్తుతం ఉన్న మాడ్గుల అభివృద్ధిలో వెనుక పడుతుందని ఏవేవో అపోహలు సృష్టిస్తున్నారు ఇర్విన్ మండల ప్రజలను తప్పు తోవ పట్టిస్తున్నారు అవ్వన్నీ నమ్మొద్దు

ఎల్బీనగర్ హనుమాన్ దేవాలయం వద్దనే బోనాల చెక్కుల పంపిణీ చేయాలి...

ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్లు..



ఎల్బీనగర్, శుభ తెలంగాణ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగ సందర్భంగా బోనాల చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇవ్వడంపై బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్లు ఎల్బీనగర్ హనుమాన్ దేవాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఎల్బీనగర్ లోని హనుమాన్ దేవాలయం వద్ద చెక్కుల పంపిణీ చేసి ఈసారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇవ్వడం ఏందని ప్రశ్నించి చెక్కులను దేవాలయం వద్దకు తెప్పించాలని దేవాదాయ సిబ్బందిని గట్టిగా నిలదీసిన ధర్నాకు దిగడంతో ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేసి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రయ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష, రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు హయత్ నగర్ పోలీస్ స్టేషన్కు చేరుకొని అరెస్టు ఆయన బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్లను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ నుండి బయటకు వచ్చిన బిజెపి కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, మోద్దు లచ్చిరెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, చింతల అరుణసురేందర్ యాదవ్, రాధాధీరజ్, కాంగ్రెస్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి విడుదలైన అనంతరం కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలతో కలిసి నాగోల్ లోని డిసిపి క్యాంప్ ఆఫీసుకు వెళ్లి జరిగిన విషయంపై డీసీపీకి వినతి పత్రం అందజేశారు.

ఎల్బీనగర్ పలు దేవాలయాలకు బోనాల జాతర చెక్కుల పంపిణీ...

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, దేవాలయాల అధికారులు...

ఎల్బీనగర్, జులై 14, శుభ తెలంగాణ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగ నేపథ్యంలో దేవాలయం ఖర్చుల నిమిత్తం వివిధ దేవాలయాలకు కొంతమేర నిధులు మంజూరు చేయడం జరిగింది. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని దాదాపు 157 దేవాలయాలకు నిధులు మంజూరయ్యాయి. శుక్రవారం ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాలకు సంబంధించిన అధికారుల సమక్షంలో వారికి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రైవేట్ దేవాలయాలకు నిధులు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బోనాల సందర్భంగా ఆలయాలకు నిధులను బోనాల జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి ఉత్సవాల నిర్వహణ దేవాలయాల వద్ద నిర్వహించే అభివృద్ధి పనుల కోసం 15 కోట్లు కేటాయించిందన్నారు. బోనాల జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేసిందని తెలిపారు భక్తులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. డ్రైనేజీ మురికినీటి సమస్యలు, వీధి దీపాలు వెలగకపోవడం, రోడ్లు మరమ్మత్తులను ప్యాచ్ వర్క్, మంచినీటి సరఫరా తదితర సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

గౌరారం లో పాఠశాలను సందర్శించిన సర్పంచ్..

శుభ తెలంగాణ : కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ను గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్ మరియు పిట్లం మండల నోడల్ ఆఫీసర్ కె విట్టల్ సందర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తప్పనిసరిగా బయోమెట్రిక్ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని వారు సూచించారు మరియు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మరియు మంచి విద్యను అందించాలని సూచించారు సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారు గత మూడు రోజుల నుండి వంట బిల్లులు సమయానికి అందకపోవడంతో వంట చేయడం తాత్కాలికంగా మానేశారని అధికారులు స్పందించి మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారికి తగిన బిల్లులు చెల్లించి మధ్యాహ్నం ఆహారం అందించే విధంగా చూడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంత్రి మధుసూదన్ ఉపాధ్యాయులు సంధ్య సంధ్య రాణి భారతి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ మహాసభ నూతన కమిటీ ఎన్నిక

నూతన అధ్యక్షునిగా గజ్జి ఐలయ్య యాదవ్



ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :మంచాల మండల అఖిల భారత యాదవ మహాసభ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు బర్ల జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షునిగా గజ్జి ఐలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఒట్టి యాదయ్య యాదవ్, ఎన్నిక యూత్ అధ్యక్షులుగా కస్రమౌని రాజేష్ యాదవ్.,ప్రధాన కార్యదర్శిగా దోమ మధు యాదవ్, ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బర్ల జగదీష్ యాదవ్ మాట్లాడుతూ ...యాదవులని రాజకీయరంగంలో ముందంజలో ఉంచాలని యాదవుల బలోపేతంకి ఎల్లవేళల కృషి చేయాలి అని ఈ కమిటీకి సూచన ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అప్పజెప్పిన పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ముందు ముందు యాదవుల కోసం పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కసర ముని మల్లేష్ యాదవ్, బద్దుల బాలరాజు యాదవ్, జనగే పాండు యాదవ్,కసుర ముని మహేందర్ యాదవ్, బూరుగు ఐలేష్ యాదవ్,కసురముని శ్రీశైలం, బోయిని నరసింహ యాదవ్,బత్తుల కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వ్యర్థాల వలన కాలనీవాసులకు సమస్యలు...

కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి...

8179221052

ఎల్బీనగర్ జూలై 14 శుభ తెలంగాణ :ఎల్బీనగర్ నియోజకవర్గం ఐక్నో డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ కాలనీలో హనుమాన్ దేవాలయం వద్ద ఉన్న హాస్టల్ సిబ్బంది చెత్తాచెదారం డ్రైనేజీలో వేయడంతో డ్రైనేజ్ ఉప్పొంగి దేవాలయానికి, రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడంతో కాలనీవాసులు కార్పొరేటర్ కు సమాచారం తెలిపిన వెంటనే స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీ వాసులతో కలిసి హాస్టల్లోనే డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి హాస్టల్ లోని చెత్తాచెదారం డ్రైనేజీలో వేయకుండ చర్యలు తీసుకోవాలని హాస్టల్స్ సిబ్బందికి తెలిపారు. కాలనీలో పలుచోట్ల బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా కాలనీవాసులకు సూచించడంతో పాటు శానిటేషన్ సిబ్బందికి పలు జాగ్రత్తలు సూచించారు ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అమర్నాథ్ రెడ్డి, మురళీధర్ రావు, రఘుపతి, వెంకటరావు, జిహెచ్ఎంసి సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com